www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 9 జులై 2023
5
వైఎస్ఆర్

శిల్పారామాన్ని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ

ప్రజాశక్తి - కడప అర్బన్

స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ రంజిత్ భార్గవ్ శనివారం కడప శిల్పారామాన్ని పరిశీలించారు. ఆయనకు శిల్పారామం అధికారులు స్వాగతం పలికారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ శిల్పారామం లోని కళ్యాణ మండపం, బోటింగ్, మినీ థియేటర్ సౌకర్యాల గురించి శిల్పారామం అధికారి శ్యామ్ సుందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏవో శివప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాలను అడిగి తెలుసుకుంటున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ

వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన సిఎం జగన్

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి సమాధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మొదటిరోజు వైఎస్ .రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి సిఎం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్దకు వెళ్లారు. అనంతరం సమాధిపై పూలమాలలు వేసి తల్లి విజయమ్మ, సతీమణి వైఎస్.భారతితో కలిసి ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలు అనంతరం సమాధి వద్ద నున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాత్రికి ఇడుపులపాయలోనే సిఎం జగన్ బస చేశారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, పోతుల సునీత, రమేష్ యాదవ్, ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, డాక్టర్ సుధ, రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లిఖార్జునరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ జఖియాఖానం, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లిఖార్జునరెడ్డి, పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి, కలెక్టర్ వి.విజయ ఎం0.2రామరాజు, ఎస్‌పి కేకేఎన్ అన్బురాజన్, జెసి గణేష్ కుమార్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాల అమలు వైఎస్ఆర్‌కే సాధ్యం

వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు షర్మిల

పేద ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నేరవేర్చుందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో దివంగత నేత వైఎస్.రాజశేఖరరెడ్డికే సాధ్యమైందని తెలంగాణ వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు షర్మిల అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ సమాధి వద్దకు ఉదయం 8 గంటలకు షర్మిల తన తల్లి విజయమ్మ, కుమారై అంజలి, కుమారుడు రాజారెడ్డిలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్‌ను గుర్తుకు తెచ్చుకొనే అవకాశం మరో సారి వచ్చిందని చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రుణ మాఫీ, ఆరోగ్య శ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ లాంటి పథకాలు పెట్టి పేద ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయిన నాయకుడని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో 46 లక్షల పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడం వైఎస్సార్‌కే సాధ్యమైందన్నారు. గెస్ట్ హౌస్‌లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఇడుపులపాయ నుంచి తన వాహనంలో కడప ఎయిర్‌పోర్టుకు చేరుకొని పాలేరుకు వెళ్లారు.

ఇడుపులపాయలోని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

సాగునీటి ప్రాజెక్టుల లీకేజీలను అరికట్టండి

- ప్రజాప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని చిత్రావతి, పైడిపాలెం లీకేజీలను సత్వరమే అరికట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజైన శనివారం సాయంత్రం ఇడుపులపాయలో సింహాద్రిపురం మండల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ చిత్రావతి రిజర్వాయర్, పైడిపాలెం రిజర్వాయర్ల లీకేజీలపై నీటి పారుదలశాఖ ఇంజినీర్లు దృష్టి సారించాలన్నారు. సింహాద్రిపురం మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాల సహకారం అందించాలని ప్రజాప్ర తినిధుల విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత అధికారులు సత్వరమే ఆలయ నిర్మాణ పనుల్ని పూర్తి చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కోరారు. దీనిపై ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. మరికొన్ని గ్రామాల్లో దేవాలయాలు నిర్మించాలని కోరుతున్నారని, జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. సూక్ష్మసేద్య (డ్రిప్) పరికరాలను సబ్సిడీతో అందించాలనే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు. ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగులో పురోగతికి అవసరమైన వ్యవసాయ పరికరాలను అందించాలని కోరినట్లు సమాచారం. మండలంలోని పలు గ్రామాల్లో రహదారులకు మరమ్మతులు చేయడంతోపాటు కొత్త రహదారులను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిసింది. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లోని పొలాలకు రహదారులు ఏర్పాటు చేయాలని కోరారు. సింహాద్రిపురం మండల ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను ఆలకించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

పేదలకు భూ పంపిణీ చేయాలి : వ్య.కా.స

ప్రజాశక్తి - కడప అర్బన్

గ్రామీణ పేదల వలసలు నివారించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి భూ పంపిణీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్ డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలతో పాటు భూ పంపిణీ నిర్వహించి దశరత్నాలు అమలు చేయాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయని, గ్రామీణ పేదల వలసలు నివారిం చడానికి ప్రతి కుటుంబానికీ మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేయాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో లక్ష ఎకరాలు అన్యాక్రాంతమైందని, అనేక దఫాలుగా జిల్లా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని భూ పంపిణీ అమలు చేయాలని కోరారు. దళితులు, పేదలు కాశినాయన, కలసపాడు, బ్రహ్మంగారిమఠం, ఒంటిమిట్ట, అట్లూరు, సిద్ధవటం, పెండ్లిమర్రి తదితర మండలాలలో సాగులో ఉన్నటువంటి పేదలకు అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బ్రహ్మంగారి మఠం మండలంలో 2007,- 08 ఏడాదిలో పంపిణీ చేసిన భూములను వెంటనే సర్వే చేసి చూపించాలని డిమాండ్ చేశారు. సోమశిల నిర్వాసితులైన ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలలో ఇళ్ల స్థలాలు ఆగిపోయిన వారికి వెంటనే ఇళ్ల స్థలాలు అమలు చేయాలని పేర్కొన్నారు. సాగుభూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గండికోట నిర్వాసితులకు కేటాయించిన భూములను పంపిణీ చేయడంలో ఎనిమిది సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. వెంటనే గండికోట నిర్వాసితులకు భూ పంపిణీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పోరుబాట

ప్రజాదృష్టి

జిల్లాలో కార్మికుల శంఖా రావం మోగుతోంది. ఆప్కాస్ ఉద్యో గుల ను రెగ్యులర్ చేయాలని కోరుతూ సిఐ టియు ఆధ్వర్యంలో ఉద్యమం ఊపందు కుంది. 2014 జూన్ రెండవ తేదీ నాటికి ఐదేళ్లు నిండిన కాంట్రాక్టు ఉద్యో గులను రెగ్యులర్ చేస్తామనడం సమంజసం. హర్షణీయమే. ఇటువంటి తరహాలోనే ఆప్కాస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే న్యాయమైన డిమాండ్ పట్ల ఎందుకు స్పందించడం లేదో పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంరక్షణకు ఆప్కాస్ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవ సరం ఉంది. కార్పొరేషన్ ఏర్పాటు చేశామనే పేరుతో ఆప్కాస్‌లోని ఉద్యోగుల ప్రయోజనాల్ని విస్మరించడం బాధాకరం. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఆరు రోజులుగా జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఎదుట ఆప్కాస్ ఉద్యోగులు వినూత్న రీతుల్లో నిరసన ప్రదర్శనలు చేస్తున్న తీరు అపూర్వం. అభినందనీయం. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసిన తరహాలోనే ఇక్కడా చేయాలనే న్యాయమైన డిమాండ్‌ను పాలకులు ఆలకించాల్సి ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో అడిగిన వారికి అడిగిన చందంగా వాగ్దానాలు చేసిన పాలకులు, గద్దెనెక్కిన తర్వాత మరి చిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే 98 శాతం హామీలను నెరవే ర్చామని చెప్పుకుంటున్న పాలకులు ఆప్కాస్ ఉద్యోగులను ఎందుకు రెగ్యులర్ చేయడం లేదో సమాధానం చెప్పాల్సి ఉంది. 2024 సార్వత్రిక ఎన్నికలు తరుముతున్న నేపథ్యంలో కార్మిక నాయకత్వం ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి. పోరాటాల ద్వారానే ఫలితాలు ఉంటాయనే చారిత్రక సత్యాల్ని పోరాటకారులు గమనంలో ఉంచుకోవాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఒకలా, ఆప్కాస్ ఉద్యోగులకు మరోలా చూడడం వివక్షను చూపించడమే అవుతుంది. ఇటువంటి వివక్ష, బానిసత్వాలకు వ్యతిరేకంగా ఆదిమ యుగం నుంచి ఆధునిక డిజిటల్ యుగం రూపు దాల్చే వరకు పోరాటమే ఇరుసుగా నడకసాగిందనే సత్యాన్ని కార్మిక శ్రేణులకు నూరిపోయాలి. ఇటువంటి సజీవ సత్యాలే ఉద్యమాల్ని మరింత ఉవ్వెత్తిన ఎగిసి పడేలా చేస్తాయని చెప్పవచ్చు.లేనిపక్షంలో భవిష్యత్ తరాలు నష్టపోతా యనే స్పృహను కలిగి నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చదువు, పనిసామర్థ్యం అంశాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులి ద్దరిదీ ఒకేతరహాలో ఉన్నప్పటికీ ఒకరికి ఒకలా, మరొకరి మరోలా చేస్తామనడం నాగరిక సమాజానికి మాయనిమచ్చగా మిగిలిపోనుంది. ఇటువంటి వ్యత్యాసాల్ని, వివక్షల్ని బానిస బతుకులకు విముక్తి పోరాటాల రూపంలోనే అన్వేషించాల్సి ఉందనే సత్యాన్ని అర్థ మయ్యే లా విడమరిచి చెప్పాలి. ఇటువంటి తిరోగమన విధానాల్ని ఐకమ త్యంతో సమర్థవంతంగా తిప్పికొట్టి తీరాల్సిందే. ఇందుకు కార్మిక లోకమంతా ఉవ్వెత్తున ఉమ్మడిగా కదిలితేనే ప్రయోజనం. లేనిపక్షం లో మరో సార్వత్రిక ఎన్నిక వచ్చే వరకు బానిస, వివక్షలనే సంకెళ్ల లోనే మగ్గిపోవాల్సి వస్తోందనే సత్యాన్ని గమనంలో ఉంచుకోవాలి. పోరాడితేపోయేవి బానిస సంకెళ్లు తప్పా మరేమీ లేదనే సత్యాన్ని పోరాట నాయకత్వం ఎలుగెత్తి చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఆదివాసీల అభ్యున్నతికి ఆధునిక విద్య

ప్రజాశక్తి - కడప

ఆదివాసీల టీచర్లతో చైర్మన్ ప్రిన్స్ వంజా

ఆదివాసీల అభ్యున్నతికి ఆధునిక విద్య ఎంతో అవసరమని ఎబిఎన్ చారిటీస్ ఫౌండర్ చైర్మన్ ప్రిన్స్ వంజా అన్నారు. ఝార్ఖండ్ రాష్ట్రం లోని ఖుంటీ జిల్లా, తిర్ల గ్రామంలో అర్గోల్ వంజ మేరీ చారిటబుల్ ట్రస్ట్ ధ్వర్యంలో నడుస్తున్న మార్నింగ్ బెల్స్ స్కూల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ సంస్థ ఫౌండర్ చైర్మన్ ప్రిన్స్ వంజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమర మాట్లాడుతూ విద్య దానం అన్నిటికన్నా గొప్పదన్నారు. విద్యావంతులు ఆ దేశ పురోగతికి పునాదులు అని పేర్కొన్నారు. ఇటీవల కొత్త విద్య సంవత్సరంలో బడిపిల్లలకు ప్రారంభ దశ నుండే పిల్లల చదువుల విషయంలో జాగ్రతలు వహించి వారి అభ్యున్నతికి అధ్యా పకులు తోడ్పడాలని సూచించారు. ఎన్ని ఇబ్బందులనైన ఓర్చి ఆదివాసీలకు నాణ్యమైన విద్య అందించటానికి కావలసిన వసతులు కల్పించడంలో తమ సంస్థ ఎప్పుడు వెనుకాడదని చెప్పారు. అనంతరం బడిపిల్లలకు స్వీట్స్ పంచి పెట్టారు. ప్రతిభ కనబర్చిన టీచర్లకు బహు మతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ఝార్ఖండ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయురాలు ఎమేలి డాంగ్, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలోకి 200 కుటుంబాలు చేరిక

కడప అర్బన్ : టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్ బాబు సమక్షంలో 43 డివిజన్‌లో సయ్యద్ యూనిస్ ఆధ్వర్యంలో దాదాపు 200 ముస్లిమ్ మైనార్టీ కుటుంబాలు టిడిపిలో చేరాయి. కడప పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి సమక్షంలో టిడిపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు, లింగారెడ్డి మాట్లాడుతూ ఇక్కడున్న మైనార్టీ మంత్రి అంజిత్ బాషా, వారి పార్టీ నాయకులు ఎక్కడ చూసినా భూములు కబ్జా చేయడం, మట్టి, ఇసుక మాఫియాను ప్రోత్సహించడం తప్ప కడపకు చేసింది ఏమీ లేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో రూ.28 కోట్లు పెట్టి ముస్లిమ్ మైనార్టీలకు హజ్ హౌస్ నిర్మించిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, లక్ష్మిరెడ్డి, సానపరెడ్డి రవిశంకర్ రెడ్డి, కరిముల్లా, జిల్లా నాయకులు నక్కల శివరాం, గంగుటూరి నజీర్, మన్సూర్ అక్బర్, జిరాక్స్ శీను, బద్వేల్ ఝాన్సీ, కళావతి, క్రిస్టియన్ శ్రీనివాసులు, నగర అధ్యక్షులు శివకొండ రెడ్డి, ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య పాల్గొన్నారు.

గైనకాలజిస్టులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

కడప అర్బన్ : వైద్యులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని డాక్టర్ వైఎస్ ఆర్ హెల్త్ యూనివర్సిటీ విసి డాక్టర్ కోరుకొండ బాబ్జి సూచించారు. కడపలో ఆంధ్ర ప్రదేశ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ రాష్ట్రస్థాయి సదస్సు నిర్వ హించారు .ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సదస్సుకు 1200 మందికి పైగా ప్రతినిధులు హాజరు కావడం తనకు సంతోషంగా ఉంద న్నారు. గైనకాలజిస్టు తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణకు విశేష కృషి చేస్తు న్నారని కొనియాడారు. డాక్టర్ సచిన్ కులకర్ణి వారి బృందం సంతాన సాఫ ల్యత పై వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సరయు, డాక్టర్ అనిల్ గుడి, డాక్టర్ ఎవిటా, గైనకాలజిస్టులు డాక్టర్ గ్రేస్ నిర్మల, డాక్టర్ తులసమ్మ, డాక్టర్ ఎస్. శాంతకుమారి, డాక్టర్ కవిత, డాక్టర్ తుషార్ కర్, డాక్టర్ మమత, డాక్టర్ శోభా గుడి, డాక్టర్ అపూర్బా కుమార్ డాక్టర్. ప్రసాద్ రెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ ఫరూక్, డాక్టర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

డాక్టర్ బాబ్జిని సన్మానిస్తున్న గైనకాలజిస్టులు

ఆ..రహదారులకు మహర్దశే..!

ఉమ్మడి జిల్లాలో తొమ్మిదింటికి గ్రీన్‌సిగ్నల్

రూ.33.20 కోట్లు కేటాయింపులు

నెలాఖరు నాటికి టెండర్లు?

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

జిల్లాలోని ఆర్‌అండ్‌బి డిపార్టుమెంట్ పరిధిలోని రహదారులకు మహర్శ పట్టనుంది. ప్రభుత్వం కడప, అన్నమయ్య జిల్లాలో తొమ్మిది రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రూ.33.20 కోట్లు కేటాయిస్తున్నట్లు జిఒను జారీ చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ చేసిన పనులకు నిధులు ఇవ్వలేక చతికితలపడుతున్న తరుణంలో కొత్త రహదారి నిర్మాణాలకు టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు వస్తారా అనేది సందేహాలకు తావిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో అన్ని అనుకున్నట్లు నడిస్తే నెలాఖరు నాటికి తొమ్మిది రహదారులు మెరుగులు దిద్దుకునే అవకాశం ఉందని చెప్పవచ్చు. అన్నమయ్య జిల్లాలోని ఆరు రహదారులకు రూ.20 కోట్లు కడప జిల్లాలోని మూడు రహదారులకు రూ.10.20 కోట్ల చొప్పున కేటాయించింది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, కోడూరు, రాజంపేట, తంబళ్లపల్లి, మదనపల్లి, కడప జిల్లాలోని జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు నియోజకవర్గాల పరిధిలో రహదారులకు మోక్షం లభించింది.

నూతన రహదారులివే..!

అన్నమయ్య జిల్లాలో రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రాజంపేట, కదిరి, తణుకూరులో రూ.1.40 కోట్లతో 2.350 కిలో మీటర్ల మేర రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని రూ.2.80 కోట్లతో 12.100 కిలో మీటర్ల మేర చిట్వేలి -కోడూరు రహదారి పొడిగింపు పనులు చేపట నున్నారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని 5.6 కిలోమీటర్ల మేర రూ.1.20 కోట్లతో కోనంపేట -గాలివీడు రహదారిని అభివృద్ధి చేయనున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని రూ.7.80 కోట్లతో 23.200 కిలోమీటర్ల మేరకు అభివృద్ధి పరచనున్నారు. మదనపల్లి నియోజకవర్గ పరిధిలో 19.70 కిలోమీటర్ల మేర రూ.4.80 కోట్లతో మదనపల్లి- చేబకూరు-రామసముద్రం రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మదనపల్లి నియోజకవర్గ పరిధిలో రూ.5 కోట్లతో మదనపల్లి-కందూరు-నిమ్మనపల్లి రహదారిని 19 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. వెరసి 81.90 కి.మీటర్ల మేర రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

కడప జిల్లాలో జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలో రూ.2.50 కోట్లతో 5.8 కిలో మీటర్ల మేర రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. బద్వేల్ నియోజకవర్గ పరిధిలో రూ.5.20 కోట్లతో 12 కిలోమీటర్ల మేర మైదుకూరు-తాటిచెర్ల రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మైదు కూరు నియోజకవర్గ పరిధిలో రూ.2.50 కోట్లతో నాగసానిపల్లి-మల్లేపల్లి రహదారి మీదుగా గంగాయపల్లి-మిట్టమానుపల్లి వరకు ఆరు కిలోమీటర్ల మేరకు రహదారి నిర్మా ణాలు చేపట్టనున్నారు. కడప జిల్లాలో 23 కిలో మీటర్ల మేరకు రహదారులను అభివృద్ధి చేయనున్నారు.

టెండర్ల గండాన్ని అధిగమించేనా!

ప్రభుత్వం తొమ్మిది రహదారి నిర్మాణ పనులకు సంబంధించి జిఒజారీ చేసిన నేపథ్యంలో ఆర్‌అండ్‌బి డిపార్టుమెంట్‌కు సవాలు ఎదురు కానుంది. రహదారి నిర్మాణ పనులకు టెండర్ల ప్రాసెస్ నిర్వహించడానికి నెల రోజుల సమయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో రహదారి నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు చేయడం లేదనే వాదన పెద్దఎత్తున వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో కాంట్రాక్టర్లు టెండర్లు వేయడానికి ముందుకు రాని పరిస్థితుల్లో రహదారి నిర్మాణ పనులు చేపట్టడం ఆర్‌అండ్‌బి డిపార్టుమెంట్‌కు పెనుసవాలుగా మారే అవకాశం కనిపిస్తోంది.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన

ప్రజాశక్తి-కడప అర్బన్

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

కాంట్రాక్టు ఉద్యోగుల తరహాలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో 6వ రోజు కడప జిజిహెచ్ ఓపి బ్లాక్‌లో చెవిలో పువ్వులు పెట్టుకుని గంటసేపు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుట్సోర్సింగ్‌లో థర్డ్ పార్టీ ఉన్నందున దోపిడీ జరుగుతుందని పేర్కొన్నారు. ఆప్కాస్ చేస్తే నేరుగా ప్రభుత్వమే చూసుకుంటుంది కాబట్టి కార్మికులకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పడం ఆప్కాస్ కార్మికులందరికీ చెవులలో పూలు పెట్టడమే విమర్శించారు. ఆప్కాస్ ఉద్యోగులకు, కాంట్రాక్టు ఉద్యోగులకు ఎడ్యుకేషన్‌లో ఏమా త్రం తేడా లేదన్నారు. పని చేసే విధానంలో కూడా తేడా ల్లేవు కానీ వారికి ఇచ్చే వేతనాల్లో తేడాలు ఉన్నాయని తెలిపారు. జూన్ 2 2014, జూన్ 2 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారిని అందరిని రెగ్యులర్ చేస్తా మని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సంతో షించాల్సిన విషయం అన్నారు. ఆ పద్ధతిలోనే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్‌లో పనిచేస్తున్న తల్లి దండ్రులకు వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. వాటిని వెంటనే పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. వెంకటసుబ్బయ్య, పి.వి. సుదర్శన్, కోశాధికారి ఎల్వి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్. భాస్కర్, బి.బాలా జీరావు, ఏసన్న, రామకృష్ణ, చెన్నయ్య, కార్యదర్శులు కొండయ్య, సురేష్, రాజారత్నం, కమిటీ సభ్యులు జయరాం, సుబ్బారావు, జయసుధ, రిమ్స్ కార్మికులు పాల్గొన్నారు.

ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు, ఎంవిఐ శివప్రసాద్ (ఫైల్‌ఫొటో)

రోడ్డు ప్రమాదంలో ఎంవిఐ దుర్మరణం

చెన్నూరు : మండల శివారులోని ఆలంఖాన్‌పల్లె సర్కిల్ వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. విధి నిర్వహిణలో ఉన్న కడప బ్రేక్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, ఆయన సహాయకుడు కేశవులు కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. మైదుకూరు వైపు నుండి కడకు వస్తున్న లారీ అతివేగంగా డివైడర్‌ను ఢీకొంది. అనంతరం పక్కనే ఉన్న ఎంవిఐ కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో వారివురు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి లారీ డ్రైవర్ తప్పిదంతో ప్రమాదం జరిగినట్లు నిర్ధారించారు. చెన్నూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు 'మల్లికార్జునీయం' పుస్తకావిష్కరణ సభ

కడప అర్బన్ : లలిత కళానికేతన్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:00 గంటలకు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలోని బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అభినందన సంచిక 'మల్లికార్జునీయం' పుస్తకావిష్కరణ సభను నిర్వహిస్తున్నట్లు లలిత కళానికేతన్ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి, సభాధ్యక్షులుగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వి సి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణా రెడ్డి, విశిష్ట అతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్, ఆత్మీయ అతిథులుగా రిజిస్టర్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, డాక్టర్ వై.యస్.ఆర్.ఆర్కిటెక్చర్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం కులపతిచివులు ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ రెడ్డి, పుస్తక సమీక్షకులుగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య పాల్గొంటారని తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

పోరుమామిళ్ల టౌన్ : తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తీర్చాలని మండలంలోని చిన్నకప్పలపల్లె బిసి కాలనీ వాసులు వేడుకుంటున్నారు. గ్రామంలోని రెండు తాగునీటి బోరులు పాడయ్యాయని పేర్కొన్నారు. దీంతో నాలుగు రోజులుగా గ్రామానికి దూరంగా ఉన్న పొలాల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నామని వాపోయారు. తాగునీరు లేక పశువులుసైతం అల్లాడుతున్నాయని చెప్పారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌కానీ, సంబంధితాధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి వసతి కల్పించాలని మహిళలు విజ్ఞప్తి చేశారు.

లోహిత్ లక్ష్మి నారాయణ సెంచరీ

ప్రజాశక్తి - కడప


సి. లోహిత్ లక్ష్మి నారా యణ (118)

ఎసిఎ సౌత్‌జోన్ అండర్-19 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వై.ఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో చిత్తూరు జట్టుకు చెందిన సి. లోహిత్ లక్ష్మి నారాయణ సెంచరీ (118 పరుగులు) చేయడంతో కర్నూలుపై మొదటి ఇన్నింగ్స్‌లో చిత్తూరు జట్టు ఆధిక్యత సాధించింది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 284 పరుగులు చేసింది. వికెట్ నష్టపోకుండా 12 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 93.0 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 313 పరుగులు చేసింది. ఆ జట్టులోని సి. లోహిత్ లక్ష్మీనా రాయణ అద్భుతంగా బ్యాటింగ్‌లో రాణిం చాడు. 127 బంతులను ఎదుర్కొని 20 బౌండరీల సహాయంతో 118 పరుగులు చేశాడు.

148 పరుగులకే కుప్పకూలిన కడప జట్టు

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో కడప జట్టు మొదటి ఇన్నింగ్స్ 148 పరుగులకే కుప్ప కూలింది. 4 వికెట్ల నష్టానికి 79 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారం భిం చిన కడప జట్టు 42.4 ఓవర్లలో 148 పరు గులకు ఆల్ అవుట్ అయింది. అనంతపురం జట్టులోని లోహిత్ సా యికిషోర్ 4, లీలా సాయి 3 వికెట్లు తీసుకు న్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రార ంభించిన అనంతపురం జట్టు 65.0 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 320 ప రుగులు చేసింది.

సంఘాన్ని బలోపేతం చేస్తాం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ ఖురేషి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు బి.ఆరిఫ్లుల్లా పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, జిల్లా స్థాయి నుంచి కమిటీలు ఏర్పాటు చేసి సంఘాన్ని పటిష్టం చేస్తామని పేర్కొన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఖురేషిలు క్రియాశీలక పాత్రను పోషిస్తారని తెలిపారు. సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా, మంగళగిరి పట్టణ అధ్యక్షులు హైదర్ అలీ, యువజన విభాగం నాయకులు అక్రమ్, బాజీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆరీఫ్లుల్లా

చింతకుంటలో షాదీఖానా నిర్మిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - దువ్వూరు

మండలంలోని చింతకుంటలో త్వరలో షాదీఖానా నిర్మిస్తామని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. గ్రామంలో రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక హెల్త్ కేర్ సెంటర్‌కు శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతకుంటలో రూ.42 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ కేర్, ఆర్‌బికె నూతన భవనాలను ప్రారంభించామన్నారు. అలాగే గ్రామంలో రూ.కోటి రెండు లక్షలతో షాదీఖానా నిర్మాణం చేపడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపేల్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ ప్రతి గుండెల్లో బతికే ఉన్నారని, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత ఆయనదే అన్నారు. కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి, జెడ్పిటిసి కృష్ణయ్య, చింతకుంట సర్పంచు కోగోటం వీరారెడ్డి, బొంతపల్లి వెంకట సుబ్బారెడ్డి, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు

ఆర్‌బికెను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఉత్తమ రైతులకు సన్మానం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

స్థానిక మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ఆర్ జయంతి, రైతు దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఒక్కో మండలం నుంచి ఇద్దరు ఉత్తమ రైతులను ఎంపిక చేసి సన్మానించారు. వైసిపి వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వైయస్ అభిషేక్‌రెడ్డి, బలరామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప వారని ఘనంగా సత్కరించి, అనంతరం రైతులకు సంప్రదాయ వస్త్రా లు అందజేశారు. రైతులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి, స్టేట్ సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, కోడి రమణ, సెక్రెటరీ రాజు, కోళ్ల భాస్కర్, శ్రీరాములు, సూరి, క్రైగేశ్వర్, మారుతిరెడ్డి, రాము, సర్పంచు మల్లేశ్వర్‌రెడ్డి (బాబు), కౌన్సిలర్లు డేనీ, సిద్దయ్య, కిషోర్, చంద్రమౌళి, భూపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు, యార్డ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సన్మానం పొందిన రైతులతో వైసిపి నాయకులు

ఇది రైతు దగా ప్రభుత్వం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వైసిపిది రైతు ప్రభుత్వం కాదని, దగా ప్రభుత్వమని టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని జగన్‌మోహన్‌రెడ్డి రైతు దినోత్సవంగా ప్రకటించడాన్ని అందరూ సంతోషించారు కానీ.. ఈ రోజు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి నాన్న ఆశయాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. నాడు రాజశేఖర్‌రెడ్డి రైతుల కోసం ఉచితంగా కరెంటు, రుణమాఫీ చేశారన్నారు. జగన్ రైతుల మోటర్లకు మీటర్లు బిగించి దగా చేస్తున్నారన్నారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు రైతులకు పెద్దపీట వేస్తూ రైతు రథాలు, ట్రాక్టరు గొర్రు, గుంటిక, విత్తనం గొర్రు, పవర్ స్ప్రేయర్లు, టార్పలిన్ పట్టలు సబ్సిడీపై ఇచ్చేవారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచి టిడిపిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నెమ్మలదిన్నె వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి

వద్దిరాలలో భూపేష్‌రెడ్డి పర్యటన

ప్రజాశక్తి - మైలవరం

మండలంలోని వద్దిరాల గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సుంకులమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రామకృష్ణ, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, రాయల్ కిరణ్, నాగేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సూర్య పెద్దిరాజు, పాపిరెడ్డి, నీలకంఠారెడ్డి, బాలరాజు, నరసింహులు, సురేష్, చిన్నగోవిందు. చిన్న, పెద్దిరాజు, పార్టీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

బస్సు సర్వీసు పునఃప్రారంభించాలని వినతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఉద్యోగులకు, ప్రయాణికులకు వీలుగా ఉన్న ఎర్రగుంట్ల-ఆర్‌టిపిపి బస్సు సర్వీసును కొనసాగించాలని ఆర్‌టిపిపి యూనియన్ నాయకులు సాంబశివారెడ్డి శనివారం ప్రొద్దుటూరు డిపో మేనేజర్ మల్లికార్జున్‌రెడికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం, ఎర్రగుంట్ల, చిలమకూరు తదితర ప్రాంతాల నుండి ఆర్‌టిపికి డ్యూటీ నిమిత్తం బయలు దేరే కాంట్రాక్ట్ కార్మికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరోనా సమయం కన్నా ముందు ఎర్రగుంట్ల నుండి చిలమకూరు మీదుగా ఆర్‌టిపిపికి ప్రతిరోజు ఉదయం ఆర్టీసి బస్సు సమయానికి అనుకూలంగా ఉందేదన్నారు. కరోనా సమయంలో ఉన్న బస్సును తొలగించారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు సొంత వాహనాల్లో వెళ్లలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇందుకు డిఎం స్పందిస్తూ అన్ని అవకాశాలు పరిశీలించి తప్పకుండా ఆర్టీసి బస్సును పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.

రోడ్డు ప్రమాదంలో సర్పంచుకు గాయాలు

ప్రజాశక్తి - దువ్వూరు

గుడిపాడు గ్రామ సర్పంచు రాజుపాలెం మహబూబ్ షరీఫ్‌కు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మహబూబ్ షరీఫ్ చింతకుంట గ్రామంలో ఎమ్మెల్యే పర్యటనకు వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై వెళుతుండగా అదుపుతప్పి బైక్ కింద పడింది. తలకు గాయాలు కావడంతో ప్రొద్దుటూరు ఆస్పత్రికి తరలించారు.

శ్మశానవాటిక రహదారి ఏర్పాటుకు సర్పంచు చొరవ

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కుమ్మరాంపల్లి గ్రామ శ్మశాన వాటికకు వెళ్లే దారి ఏర్పాటుకు సర్పంచు శివరామిరెడ్డి చొరవ చూపారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో అవసరమైన సమయంలో ప్రజలు చాలా ఇబ్బందులుపడేవారు. ఈ విషయాన్ని గ్రామస్తులు సర్పంచు శివరామిరెడ్డి, ఎమ్మెల్యే రఘురామి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే హామీ మేరకు సర్పంచు రహదారి ఏర్పాటుకు శనివారం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే, సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు.

దారి ఏర్పాటుకు జరుగుతున్న పనులు

చినుకు రాలదు.. అరక సాగదు!

అదును దాటుతుందని రైతుల్లో ఆందోళన - ప్రశ్నార్థకంగా మారిన ఖరీఫ్ సాగు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తుంటారు. అయితే కొన్ని రోజులుగా మేఘాలు ఊరిస్తున్నాయే తప్ప.. వర్షాలు లేవు. చినుకులు పడినా.. పదును వర్షం పడలేదు. ఈ పరిస్థితుల్లో ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకమైందని రైతుల్లో ఆందోళన నెలకొంది. గత నెల మొదటి వారంలోనే వర్షాలు కురుస్తాయనే ఆశతో రైతులు ఉన్నప్పటికీ నిరాశే మిగిలింది. మే 25న రోహిణి కార్తెతో వానాకాలం పంటల సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు. రోహిణితోపాటు మృగశిర కార్తె, ఆరుద్ర కార్తె దాదాపు పూర్తయినప్పటికీ వానలు కురువడంలేదు. ఎండ తీవ్రత వల్ల నేటికీ నేలలో వేడి తగ్గలేదు. ఖరీఫ్ సీజనులో రైతులు ఎక్కువగా వర్షాలపైనే ఆధారపడి వేరుశనగ పంటను సాగు చేస్తారు. సాధారణంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే మే రెండోవారం నుంచే అడపాదడపా వానలు పడతాయి. దీంతో వేరుశనగ సాగుకు అనువుగా రైతులు ముందస్తుగా దుక్కులు చేస్తారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ దాటిపోతున్నా వరుణుడు కరుణించడం లేదు. ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేసే రైతుల్లో దిగులు పట్టుకుంది. చినుకు నేల రాలక అన్నదాతలు ఆకాశం వైపు దీనంగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఇంతవరకు వర్షం రాకపోవడంతో పొలాల్లో దుక్కులు సిద్ధం చేయడానికి కావడంలేదు. ఇంకా పొలాలన్నీ బీడుగానే దర్శనమిస్తున్నాయి.

ఊరిస్తున్న వరుణుడు..

మే మొదటి వారంలో మాత్రం అడపాదడపా కొన్ని మండలాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదైంది. దీంతో ఆయా మండలాల్లోని కొందరు రైతులు దాదాపు 5 వేల హెక్టార్ల మేరకు తొలివిడత దుక్కులు చేశారు. అప్పటి నుంచి ఉరుములు, మెరుపులు, పెనుగాలులతో వరుణుడు ఊరిస్తున్నాడు. మబ్బులు కమ్ముకున్న వెంటనే పెనుగాలులు రావడం, పిడుగులు పడడంతో ఉద్యాన పంటల రైతులు నష్టపోతున్నారే తప్ప, మిగిలిన రైతులకు ఉపయోగం లేకుండాపోతోంది.

ఖరీఫ్ సాగు కోసం సిద్ధంగా ఉన్న పొలం

చినుకు రాలలేదు..

వేరుశనగ సాగు కోసం దుక్కులు చేసి, విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకున్నాం. వర్షం రాలేదు. పంట దిగుబడి రావాలంటే జూన్ చివర్లో విత్తు పడాలి. కానీ జూన్ నెల దాటినా వర్షం పడలేదు. ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారిది.

- మదన్‌మోహన్‌రెడ్డి, రైతు, లింగాల మండలం

19 నుంచి సిఐటియు మహాసభలు

కరపత్రాలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

సిఐటియు జమ్మలమడుగు పట్టణ 1వ మహాసభలను ఈ నెల 19, 20వ తేదీల్లో నిర్వహిస్తున్నామని, వాటిని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆ మేరకు స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయంలో శనివారం సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు విజయ్‌కుమార్, అంగన్వాడీ యూనియన్ పట్టణ అధ్యక్షురాలు భాగ్యమ్మ, సిఐటియు నాయకులు దాసు, విజయ్ మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కార్మిక ఉద్యమంలో అగ్రభాగాన ఉన్న సిఐటియు 1970లో కలకత్తా నగరంలో స్థాపించబడిందన్నారు. 'ఐక్యత-పోరాటం' అనే నినాదంతో ఏర్పడిన సిఐటియు కార్మికుల పోరాటాలను ఉధృతం చేయడానికి దేశవ్యాప్తంగా ఏనలేని కృషి చేసిందని తెలిపారు. 52ఏళ్లుగా దేశంలో ఉన్న ప్రతిష్ఠాత్మకమైన పోరాటాలు నిర్వహిస్తూ, కార్మిక ఉద్యోగ వర్గాల పోరాటాలు చేస్తూ ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని వివరించారు. మహాసభలకు సిఐటియు ఆల్ ఇండియా జనరల్ కౌన్సిలింగ్ మెంబర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా కార్యవర్గం పాల్గొంటుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఆటో రంగం అధ్యక్షులు ఆదాము, అబ్రహం, సభ్యులు దివాకర్, కృష్ణ, మన్సూర్ పాల్గొన్నారు.

నేడు ఒబెరాయ్ హోటల్‌కు భూమిపూజ

హెలిప్యాడ్ వద్ద డాగ్ స్క్వాడ్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం గండికోటలో ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం పర్యాటక ప్రదేశమైన గండికోటలో ఒబెరాయ్ హోటల్ నిర్మాణం కోసం సిఎం భూమిపూజ చేయనున్నారు. సిఎంతోపాటు ఒబెరాయ్ హోటల్ ప్రతినిధులు వస్తున్నట్లు సమాచారం. ఉదయం 9.20 గండికోటలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి 9.30 కార్యక్రమం వద్దకు వచ్చి అక్కడే ఫౌండేషన్ స్టోన్ వేసిన అనంతరం వ్యూ పాయింట్ వద్దకు చేరుకుంటారు. అక్కడ అద్దాలతో కూడిన ఆహ్లాదకరమైన పాయింట్‌ను ఎసితో తయారు చేశారు. మెయిన్ రోడ్డు నుంచి భూమిపూజ చేసే ప్రదేశం వరకు రోడ్డు వేశారు. హెలిప్యాడ్ వద్ద క్లూస్ టీమ్‌తోపాటు డాగ్ స్క్వాడ్ పరిశీలించారు. దాదాపు సభా వేదిక వద్ద 350 మంది కూర్చొనేలా సీట్లు, 100 మంది విఐపి సీట్లు ఏర్పాటు చేస్తున్నారు. వైసిపి నాయకులకు దాదాపు 450 మందికి ఎంట్రీ పాస్‌లు ఇచ్చారు. అధికారులు, వైసిపి నాయకులు మిగతా వారందరూ కలిసి దాదాపు 1000 మంది ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. ఇది ప్రయివేట్ ప్రోగ్రామ్ కావడంతో అధికారికంగా సభను నిర్వహించడం లేదని తెలుస్తోంది. మొత్తం మీద భూమిపూజ వద్ద 40 నిమిషాలు, వ్యూ పాయింట్ వద్ద పది నిమిషాల కోసం జిల్లా, జమ్మలమడుగు రెవెన్యూ, ఆర్అండ్‌బి యంత్రాంగం అంతా నాలుగు రోజుల నుంచి పనిలో నిమగ్నమయ్యారు. ఎట్టకేలకు ఏర్పాట్లు శనివారం సాయంత్రానికి పూర్తి చేశారు.

అద్దాలతో తయారు చేస్తున్న వ్యూ పాయింట్

టమోటా కోసం మహిళల అగచాట్లు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని మార్కెట్ యార్డులో శనివారం కిలో టమోటా రూ.50 పంపిణీలో మహి ళలు బారులుతీరారు. రెండు రోజులుగా మార్కెట్ యార్డ్‌లో టమోటాలు లేక శనివారం పంపిణీ చేస్తామని ప్రకటిం చారు. పట్టణ పరిధిలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో మార్కెట్ యార్డ్‌లో రద్దీ నెలకొంది. ఒక వ్యక్తికి కిలో మాత్రమే ఇస్తుండడంతో రద్దీ పెరిగింది.

బారులుతీరిన మహిళలు

వైఎస్ఆర్ అగ్రి టెస్ట్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - ముద్దనూరు

వైఎస్ఆర్ రైతు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టు ల్యాబ్‌ను శనివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన వ్యవసాయ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి, ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు కమిటీ చైర్‌పర్సన్ ఉమాదేవి, వైసిపి నాయకులు గుర్రప్ప, వైస్ ఎంపిపి పుష్పలత, ఎడిఎ వెంకట సుబ్బయ్య, ఎఒ వెంకటకృష్ణారెడ్డి, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ సుమంత్ యాదవ్, ఎంపిటిసి జెడి ఇంద్రాణి, నాయకులు వీరప్రతాప్, రవికుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ఉద్యమం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలను వెంటనే రద్దు చేయక పోతే ఉద్యమం తప్పదని అఖిల పక్ష నాయకులు హెచ్చరించారు. స్థానిక విద్యుత్ సబ్ డివిజనల్ ఇంజనీర్ ఆఫీస్ సిబ్బందికి వినియోగదారుల నుంచి సేకరించిన సంతకాలు వినతి పత్రాన్ని అఖిలపక్ష నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం, టిడిపి నాయకుడు గొటూరు నాగభూషణం, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రవేటీకరణలో భాగంగా చేపట్టిన వ్యవసాయ మోటర్లకు స్మార్ట్ మీటర్లు విధానాన్ని విరమిం చుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దా నాలకు తిలోదకాలు ఇచ్చి ఎడాపెడా విద్యుత్ ఛార్జీలు పెంచుతోందన్నారు. రాష్ట్రంలో 1.89 కోటి మందికి స్మార్ట్ మీటర్లను బిగించి రూ.13,500 కోట్లు వృథా ఖర్చులతో ప్రజలపై బాదుడుకు సిద్ధమైందన్నారు. పెంచిన అదనపు ఛార్జీలను వెనక్కి తీసుకోకపోతే రైతులు, వినియోగ దారులను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తన్న, నరసింహారెడ్డి, సుబ్రమ ణ్యం, సిపిఐ కార్యక్రమంలో నాయకులు ఎస్ బాషా, మురళి, జగ్గరయ్య, అంజనప్ప, ఆమ్‌ఆద్మీ పార్టీ మండల నాయకులు గౌస్ బాషా, మడక శ్రీనివాసులు, రవికుమార్, టిడిపి నాయకులు మహబూబ్ షరీఫ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

చేరికలు గ్రూపు రాజకీయాల్లో భాగమే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రెండు రోజుల క్రితం టిడిపిలో జరిగిన చేరికలు వర్గరాజకీయాల్లో భాగమే అని మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ వైసిపికి నష్టంలేదూ.. టిడిపికి లాభం లేదన్నారు. ప్రొద్దుటూరులో టిడిపిలో ఏడు వర్గాలున్నాయని టిడిపికి చెందిన నాయకులే ఒక వర్గం నుండి మరో వర్గంలోకి చేరారన్నారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జబీవుల్లా గతంలో టిడిపిలోనే వరదరాజులరెడ్డి వర్గంలో కొనసాగుతున్నారని తెలిపారు. 22వ వార్డు కౌన్సిలర్ మహ్మద్‌గౌస్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినప్పటికీ ఆయన తండ్రి మహమూద్ మంచితనం అభిమానాన్ని గుర్తించి వైసిపిలో చేర్చుకున్నామన్నారు. మహమూద్ కరోనాతో మృతి చెందాడని గుర్తు చేశారు. గౌస్ వ్యవహారం అనుకూలంగా లేకపోవడంతో పార్టీ నుండి సస్పెన్షన్‌కు గురయ్యారన్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ సావిత్రమ్మ 2014లో వైసిపి తరపున కౌన్సిలర్‌గా పోటీచేసి ఓటమి పాలయ్యారని తెలిపారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ ముక్తియార్ 2015-16లో వైసిపిలో కొనసాగారన్నారు. వీరంతా టిడిపిలోనే వరద వర్గంలో కొంత మంది ముక్తియార్ వర్గంలో కొంత మంది కొనసాగుతూ ఉండి వారి వ్యక్తిగత కారణాలతో పక్కచూపులు చూస్తున్న తరుణంలో టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చంద్రబాబు వద్ద వీరికి పార్టీ కండువా కప్పి ఫోటోలకు ఫోజులిచ్చారన్నారు. వీరిలో ఎవరైనా 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి గెలుపునకు కృషి చేశారని నిరూపిస్తే తాను వైస్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు ఇర్ఫాన్‌బాషా, జీలానిబాషా, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి

ప్రజాశక్తి - కొండాపురం

రాజకీయ నాయకుల్లో ఆదర్శనీయులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైసిపి మండల నాయకులు చింతా రాజారెడ్డి, కొయ్యగూర పెద్దిరెడ్డి కొనియాడారు. వైఎస్ జయంతి సందర్భంగా వేడులకను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భర్త వై.శేఖర్, నగడిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెల్లాల రామలింగేశ్వరరెడ్డి, కె.సూర్యనారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, పి.నారాయణరెడ్డి, రామాంజల్ రెడ్డి, దాదు రామకష్ణారెడ్డి, బుజ్జి, సిద్దా ఆదినారాయణరెడ్డి, వెన్నపూస బాబుల్‌రెడ్డి, సాయికుమార్, ఆదిరెడ్డి రవికుమార్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పులివెందుల పాత బస్టాండ్ సమీపంలో ఉన్న దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీ అవినాష్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర వైద్య కార్యదర్శి వైయస్ అభిషేక్‌రెడ్డి, పురపాలక ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిషోర్, కో-ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, నాయకులు కోళ్ల భాస్కర్, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ ప్రసాద్, బలిజ సంఘ అధ్యక్షుడు ప్రసాద్, సోపాల వీర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ముద్దనూరు :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. వైసిపి యువ నాయకులు డాక్టర్ నవజ్యోత్‌రెడ్డి, నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, మండల సచివాలయం కన్వీనర్ సుమంత్ యాదవ్, మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచు వీరాంజనేయరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శివారెడ్డి, నాయకులు మధుసూదనరెడ్డి, మౌనిక మిల్క్ డెయిరీ ఎండీ శ్రీనివాసులు, రాష్ట్ర యువజన నాయకులు రవికుమార్, భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ ఖదీర్‌బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అసలు సిసలైన కాంగ్రెస్ వాది అని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. వైఎస్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసింహారెడ్డి, బద్రి, రాఘవయ్య, రవి, శివారెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవగుడి గ్రామం, పట్టణంలోని సాయిరాం థియేటర్, నూతన కూరగాయల మార్కెట్, మున్సిపల్ కార్యాలయంలోని వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, హస్తకళల చైర్‌పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, వైసిపి నాయకులు హనుమంత్‌రెడ్డి, నరసింహులు, దూదేకుల పెద్ద కులాయప్ప, బేపారి షామిర్ అలీ, కార్యకర్తలు పాల్గొన్నారు. **చాపాడు :** ప్రజలు మెచ్చిన నాయకులు డాక్టర్ వైఎస్ఆర్ అని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా మైదుకూరులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి, కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమణ్ నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **చాపాడులో..** ఎంపిపి టి.లక్షుమయ్య, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు జయరామిరెడ్డి, సివి సుబ్బారెడ్డి, రమణయ్య, ప్రసాద్, వెంకటసుబ్బారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, జయరాజు పాల్గొన్నారు. **వేంపల్లె :** దివంగత నేత వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి వైఎస్ఆర్ పార్కులో, రాయచోటి బైపాస్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్‌వలి, దేవస్థానం చైర్మన్ కుర్రాకుల వెంకటేష్, మండల కో-ఆప్షన్ మెంబర్ హసనయ్య, వైసిపి నేతలు మటన్ బాబా, కమతం రాజా, కటిక చంద్రశేఖర్, ముత్యాల ఆంజనేయులు, టైల్స్ మౌలా, షెక్షావలి, నిసార్, అలిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, ఖాదర్‌బాషా, సల్మా, రవిశంకర్ గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. **కలసపాడు :** మండలంలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపిపి బోదనబోయిన నారాయణ, జడ్పిటిసి అంకన్నగురివిరెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి పురుషోత్తమ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, సచివాలయాల పర్యవేక్షణ, మండల కన్వీనర్, చిత్త రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ శివలీల , సర్పంచులు, ఎంపిటిసిలు, కలసపాడు వైసిపి నాయకులు, వీరారెడ్డి, సుధా, లక్ష్మీ రెడ్డి, ఖాతా సుబ్బారెడ్డి, రాంబాబు, షరీఫ్, మాజీ సర్పంచులు, బూత్ కన్వీనర్లు, రథసారథులు వాలంటీర్లు వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **చెన్నూరు :** స్థానిక ఎంపిపి, పార్టీ కార్యాలయాల్లో, పాతబస్టాండ్‌లో, రామనపల్లె వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపిపి చీర్లసురేష్‌యాదవ్, పార్టీ కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి చిన్న, ఎంపిటిసిలు నాగిరెడ్డి, నిరంజన్ రెడ్డి, సర్పంచులు తుంగచంద్ర యాదవ్, ఎస్ నారాయణరెడ్డి, అడవి శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పి.గణేష్ రెడ్డి, డిసి ఎంఎస్ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, పార్టీ నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రఘురాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, జగన్నాథం ఎర్ర సాని. మోహన్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, సిఎం చంద్రారెడ్డి, కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **కడప :** నాడు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షుడు మదురెడ్డి, జిల్లా కార్యదర్శులు ప్రసాద్, ఓబులేసు, బిసి నాయకుడు శ్రీనివాసులు, యన్యస్యూ ఐ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి,సూర్యుడు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు క్రిష్ణ రెడ్డి, గౌరీ పాల్గొన్నారు. **వైసిపి కార్యాలయంలో...** ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్ బాబు, సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పోలీస్ అనిల్ కుమార్, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి కడప నగరం పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **అట్లూరు :** అట్లూరు క్రాస్ రోడ్‌లో శనివారం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్ణారెడ్డి వైసిపి కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక చైర్మన్ ఆర్ మాధవరెడ్డి, వైసిపి నాయకులు రెడ్డయ్య, పెంచల్‌రెడ్డి, రమణయ్య, సుబ్బరాయుడు, గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు.

పులివెందులలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ, నాయకులు

ఇడుపులపాయలో వైఎస్ ఘాట్ వద్ద షర్మిలా, విజయమ్మ

జమ్మలమడుగులో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, నాయకులు

కడప : వైఎస్ఆర్ జయంతిలో వైఎస్ఆర్‌టియుసి నాయకులు